# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించాలి


మొకట్రావ్‌పేట గ్రామానికి చెందిన మహిళలకు కండువా కప్పుతున్న మంత్రి ఈశ్వర్


మొక్కట్రావ్‌పేట గ్రామానికి చెందిన మహిళలతో మంత్రి ఈశ్వర్

- తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, రాకముందు పడ్డ కష్టాలను వివరించాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్
- వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానం

ధర్మపురి/ధర్మపురి రూరల్/వెల్గటూర్/గొల్లపల్లి, నవంబర్ 22: ధర్మపురి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధితో సంక్షేమ పథకాలపై గ్రామాల్లో చర్చ జరగాలని, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికీ వివరించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్ కార్యకర్తలకు సూచించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం వెల్గటూర్ మండలం మొక్కట్రావ్‌పేట కాంగ్రెస్ పార్టీ నుంచి 10వ వార్డు సభ్యురాలు శైలజ, 9వ వార్డు సభ్యురాలు రాధ ఆధ్వర్యంలో దాదాపు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. గొల్లపల్లి మండలం ఇస్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు దాదాపు 50 మంది జడ్పీటీసీ గోస్కుల జలేంధర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామం నుంచి దాదాపు 50 మంది యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, గత కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. ముఖ్యం గా ఈవీఎంల గురించి వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పు ల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.


పెగడపల్లి : నర్సింహునిపేటలో ముడుపు కడుతున్న బీఆర్ఎస్ నాయకులు


గొల్లపల్లి: మల్లన్నపేట ముడుపు కట్టడానికి వచ్చిన నియోజకవర్గంలోని దివ్యాంగులు

# కొప్పుల గెలుపొందాలని ముడుపులు

- ఆలయాల్లో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు
- కారు గుర్తుకే ఓటెయ్యాలని ప్రచారం


పెగడపల్లి: మ్యాకవెంకయ్యపల్లిలో మంత్రి ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెగడపల్లి, నవంబర్ 22: ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ ఆ పార్టీ మండల, యూత్ నాయకుల ఆధ్వర్యంలో నర్సింహునిపేట ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ముడుపు కట్టారు. ముందుగా గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టి, భారీ ర్యాలీ తీశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ ఆంజనేయస్వామివారికి ముడుపు కట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ నేరువట్ల బాబుస్వామి. పార్టీ గ్రామ అధ్యక్షుడు అన్నారపు కనకయ్య, ఉప సర్పంచ్ సంది చంద్రారెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, సాయికృష్ణారెడ్డి, మహేశ్, ప్రవీణ్, కనకరాజ్, కిరణ్, గోపాల్‌రెడ్డి, వీరారెడ్డి, అనిల్, కనకారెడ్డి, రాజనర్సయ్య, పోచయ్య, చంద్రయ్య, ప్రణయ్, ఎల్లయ్య, నరేశ్ పాల్గొన్నారు.

గొల్లపల్లి, నవంబర్ 22: మల్లన్నపేట శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ధర్మపురి నియోజకవర్గంలోని దివ్యాంగులు బుధవారం బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందాలని ప్రత్యేక పూజలు చేసి ముడుపు కట్టారు. ధర్మపురి ధర్మరాజు కొప్పుల ఈశ్వర్‌కు దివ్యాంగులు పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు దివ్యాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర కో ఆర్డినేటర్ బండి సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, గొల్లపల్లి అధ్యక్షుడు రాజేందర్, ధర్మారం అధ్యక్షుడు మహేశ్, వెల్గటూర్ అధ్యక్షుడు నరేశ్, ధర్మారం అధ్యక్షుడు సత్యనారాయణ, ఎండపల్లి అధ్యక్షుడు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి, నవంబర్ 22: ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలువాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ, యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మద్దులపల్లి, వెంగళాయిపేట, నందగిరి, ఐతుపల్లి, లింగాపూర్, నర్సింహునిపేట, ఎల్లాపూర్, దోమలకుంట గ్రామాల్లో కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి, నవంబర్ 22: మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ ఫలాలు అందరికీ అందాలన్నా, మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఈ ఎన్నికల్లో నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగా రెడ్డి, నాయకులు లింగా రెడ్డి, కొమురయ్య, కన్ను, రత్నం, శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్ తదిరులు పాల్గొన్నారు.


గొల్లపల్లి : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మళ్లా నువ్వే గెలుత్తవ్ కొడుకా

- నా ఓటు కారు గుర్తుకే..
- బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించిన 95 ఏండ్ల వృద్ధురాలు


ఈశ్వర్‌ను ఆశీర్వదిస్తున్న రామలచ్చవ్వ

ధర్మపురి, నవంబర్ 22: బూరుగుపల్లి గ్రామంలో బుధవారం మంత్రి ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన నాయిని రామలచ్చవ్వ అనే 95 ఏండ్ల వృద్ధురాలు మంత్రి ఈశ్వర్ దగ్గరకు వచ్చి 'బిడ్డా.. మళ్ల నువ్వే గెలుస్తవ్ కొడుక.. నా ఓటు కారు గుర్తుకే' అంటూ ఆశీర్వదించింది. నేను గిన్నేండ్ల నుంచి చూసుకుంట వస్తన్న గిట్ల పథకాలు ఎవలు ఇయ్యలె.. మీ లెక్క ఎవరూ చేయలె అని బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించింది. ఈ సందర్భంగా 'నమస్తే తెలంగాణ' వృద్ధురాలిని పలుకరించగా ఆమె మాటల్లోనే.. ''దాదాపు 75 ఏండ్ల సుంది ఓటు వేస్తున్న. ఇందిరమ్మ పాలన చూసిన, ఆమె బాపు పాలన కొంత చూసిన. ఆ ఎడ్డి కాలంల కొంత మంచిగనే అనిపిచ్చింది. కానీ ఇప్పుడు కేసీఆర్ సారు పాలన చూస్తున్న.. జోరుగ ఉన్నది. నాకు నెల నెల పింఛిన్ అత్తుంది. ఆ పైసలతోటే దవాఖాన ఖర్చులు ఎల్లుతన్నయ్. పండ్లు ఊసిపోతే కేసీఆర్ పింఛన్ పైసలతోటే పండ్లు పెట్టించుకున్న. కండ్లు కనబడపోతే కేసీఆర్ అద్దాలు ఇచ్చిండు. ఇప్పటి ఆడిపోలగాండ్లకు లగ్గం చేసుకుంటే లక్ష రూపాలు ఇత్తుండట. కాన్పు అయితే పైసలు ఇత్తుండట. పొలం జేత్తే మనకే పైసలు పడుతున్నయ్. బేంక్‌ల అప్పు తీసుకుంటే మాఫీ అయితున్నయ్. ఎన్కట మా ఊరు తీసేసిట్టు ఉండె. ఇప్పుడు మా ఊరు పట్నం లెక్క అయింది. గిన్ని చేసిన కేసీఆర్ సారుకే నా ఆఖరి ఓటు వేస్త.. మళ్ల ఓట్లు అచ్చే వరకు దేవుడు ఉంచుతడో లేదో కొడుకా.. ఉంచితే మళ్ల కారుకే ఏత్త. అందరు కూడా కారు గుర్తుకే ఓటు ఏయాలె. .నా అనుభవంతోటి చెబుతున్న బిడ్డ'' అంటూ పేర్కొన్నది.

## నేడు ఎమ్మెల్యే దాసరి ప్రచారం

ఓదెల, నవంబర్ 22: మండలంలోని పలు గ్రామల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి గురువారం ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఉదయం గుంపుల, భీమరిపల్లి, కొమిరె, అబ్బిడిపల్లి, నాంసానిపల్లి, సాయంత్రం హరిపురం, ఓదెల గ్రామాల్లో ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి



ర్యాలీ తీస్తున్న అధికారులు, సిబ్బంది

పెద్దపల్లి, నవంబర్22: అసెంబ్లీ ఎన్నికల్లో వయోజనులు ఓటు హక్కును వినియోగించుకోవాలని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్ కోరారు. పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు కలిసి స్వీప్ అవగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఈనెల 30 పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులందరు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పత్తి కొనుగోళ్లు

పెద్దపల్లి, నవంబర్22: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. బుధవారం 279 మంది రైతుల నుంచి 985 క్వింటాళ్ల పత్తిని వ్యాపారులు కొనుగోలు చేశారు. క్వింటాల్ పత్తికి కనిష్ఠ ధర రూ. 5811, గరిష్ఠ ధర రూ. 6783, మోడల్ ధర రూ. 6645 పలికిందని మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్ వెల్లడించారు.

## రూ. 1, 62 కోట్లు జప్తు..

పెద్దపల్లి, నవంబర్ 22: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టి ఇప్పటి వరకు రూ. రూ. 1, 62, 72, 360 జప్తు చేయగా, రూ. 1, 19, 97, 360 విడుదల చేసినట్లు పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సరైన ఆధారాలు లేని రూ. 42. 75 లక్షల నగదు విడుదల చేయలేదని వెల్లడించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘునలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సీ-విజల్ యాప్ ద్వారా 171 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా1475 ఫిర్యాదులు అందాయని, వాటిని పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు.